RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:22 SUNDAY ,MAY 24,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :22 ఆదివారం, మే 24, 2026, పేజీలు -20 వెల :5/-


CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

## రూ.43.80 కోట్లతో వేద పాఠశాలకు భూమి పూజ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమి పూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండ పైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, - మిగతా2లో



# హరీష్ రావువి పగటి కలలు

## మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా వద్దా ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని - మిగతా2లో

# కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాక పోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల - మిగతా2లో



# పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతుండగానే.. ఇరాన్‌పై మరోసారి దాడికి దిగేందుకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దేశంలోని పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ పౌర విమానయాన సంస్థ విమానయాన సిబ్బందికి నోటమ్ - మిగతా2లో



# ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి మండిపడ్డారు. ధాన్యం ఎక్కడా సక్రమంగా కొనగడం లేదన్నారు. నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, - మిగతా2లో



# ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. - మిగతా2లో

# తెలంగాణ ఎండల తీవ్రత పై ప్రభుత్వం అలర్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్ పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతల పై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతి చెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల - మిగతా2లో



# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో - మిగతా2లో



# ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచన చేయాలని.. ఓటు ఎవరికో వేసి దేవుడిని ఏదో అడిగితే ఎవరూ ఏం - మిగతా2లో



## యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

-మొదటిపేజీ తరువాయి

రూ. 1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ. 43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

## హరీష్ రావువి పగటి కలలు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

## కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం

-మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహామాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. 2020లో ట్రంప్ జూనియర్‌కు ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరగ్గా.. తర్వాత దానిని రద్దు చేసుకున్నారు. అనంతరం మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ట్రంప్ జూనియర్ గతేడాది ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు.

## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

-మొదటిపేజీ తరువాయి

కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహూకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది. ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

# పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

ఈ నెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ నోటమ్ జారీ చేసే సమయంలో ఖతార్ ప్రభుత్వానికి చెందిన ఓ వీఐపీ విమానం ఇరాన్ గగనతలాన్ని దాటింది. ఆ విమానం శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం టెహ్రాన్‌కు వచ్చిన ఖతార్ ప్రతినిధి బృందానికి చెందినదిగా తెలుస్తోంది. ఇక, అమెరికా- ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో ఏ క్షణమైనా ఒప్పంద ప్రకటన వెలువడే అవకాశముంది. అదే సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు చివరి నిమిషంలో విఫలమైతే.. టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇరాన్ కూడా తన గగనతలాన్ని మూసివేయడంతో.. పశ్చిమాసియాలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మరోసారి దాడులకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఇలా అప్రమత్తమైంది. ఈ పరిణామంతో గల్ఫ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. యూఎస్ మరోసారి యుద్ధాన్ని ప్రారంభించిన పక్షంలో దీటుగా ఎదుర్కొనేందుకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, ఇతర సాయుధ దళాలు సిద్ధమవుతున్నట్టు ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ ఒక కథనాన్ని ప్రచురించింది. అమెరికా ఆస్తులకు నష్టం కలిగేలా, ప్రయోజనాలు దెబ్బతినేలా దాడులకు ప్రణాళికలను ఇరాన్ మిలిటరీ సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ వారాంతాన్ని న్యూజెర్సీలో గడపాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన ప్లాన్స్‌ను అకస్మాత్తుగా రద్దు చేసుకుని రాజధాని వాషింగ్టన్‌కు తిరిగొచ్చారు. దీంతో, పశ్చిమాసియాలో మళ్లీ ఘర్షణలు మొదలవుతాయన్న వార్తలు మీడియాలో వెలువడ్డాయి. ఈ వారాంతంలో మెమోరియల్ డే వేడుకల్లో పాల్గొనాల్సిన అమెరికా నిఘా సంస్థల సీనియర్ అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకుని వాషింగ్టన్‌కు తిరిగొచ్చేశారు. రాబోయే 24 గంటల్లో దౌత్యపరమైన పురోగతి లేని పక్షంలో దాడులు మొదలుపెట్టేందుకు ట్రంప్ కూడా సుముఖంగానే ఉన్నట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నా తెరవెనుక దౌత్యమార్గాల్లో ప్రయత్నాలు ముమ్మర స్థాయిలో జరుగుతున్నట్టు కూడా తెలుస్తోంది. చర్చల్లో కొంత పురోగతి కనిపించిందని విశ్వసనీయ వర్గాలు చెప్పినట్టు తస్నిమ్ వార్తా సంస్థ పేర్కొంది.

# తెలంగాణ ఎండల తీవ్రత పై ప్రభుత్వం అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ప్రజల ప్రాణ రక్షణెళి తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. హీట్‌వేవ్‌పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎండదెబ్బకు గురైన వ్యక్తులకు ఆయా ఆస్పత్రులు అత్యవసర చికిత్స అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో భానుడి భగభగలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, 18కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో అధికారులు 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 43 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాలు తీవ్ర వడగాలుల ప్రభావానికి గురవుతున్నాయి. వడదెబ్బ ప్రభావం ఆందోళనకరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పి ఉంటుంది. హీట్ ఇంజురీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. షుగర్, బీపీ పేషెంట్లు మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ. 12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ౦ఎ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు. భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

# ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై స్పందించారు. 'భక్తి అంటే నాది.. నేను రియల్ ఎస్టేట్‌లో సంపాదించిన డబ్బులతో సీతారాముల కల్యాణం చేస్తాను. తెలంగాణలో ఒక్క బీజేపీ నేత అయినా నాలాగా చేస్తారా?. రాములవారి కల్యాణం చేసి నేనెప్పుడైనా ఓట్లు అడిగానా?. ఛత్రపతి శివాజీకి లేని మతం మీకెందుకు?. శివాజీ దగ్గర ముస్లింలు మంత్రులుగా పనిచేశారు. బీజేపీ నేతలు చదువుకోవాలి. ఆ పార్టీ వాళ్లు మాట్లాడితే హిందువులు అంటారు. రాజ్యాంగాన్ని తీసేసే కుట్ర బీజేపీ చేస్తోంది. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పాటుపడు తున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశ ప్రజలకు కవచం లాంటిది రాజ్యాంగం. కవచకుండలాలు ఉన్నంతకాలం కర్ణుడిని ఎవరూ చంపలేకపోయారు. అవి దానం చేశాక కర్ణుడి ప్రాణాలు పోయాయి. ఎన్నికల కమిషన్ ద్వారా ఓటు చోరీ చేసి కమలం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఓట్లను దొంగిలించి ఎంపీ సీట్లు గెలిచింది. దేవుడి పేరుతో, మతం పేరుతో, దొంగ ఓట్లతో ఆ పార్టీ గెలుస్తోంది. దేశ ప్రజలు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారు. రాజ్యాంగాన్ని తీసేస్తే మరింత ప్రమాదంలో పడతారు. దేశం 67 ఏళ్ల పాలనలో రూ. 54 లక్షల కోట్ల అప్పు చేస్తే.. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ. 1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఊహుల్ కుటుంబం అధికారం కోసం ఏనాడూ తాపత్రయపడలేదు. ఆయనది ఆస్తులు, ప్రాణత్యాగం చేసిన కుటుంబం. ప్రధాని పదవిని రాహుల్ త్యాగం చేశారు. అధికారం చేపట్టిన తర్వాత మోదీ చేసిన మంచి ఒక్కటి చెప్పండి' అని మండిపడ్డారు.

# ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. 'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్దాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ముకొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాల్లోవివరాలు సేకరించాకనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను తెలుసుకుని మాట్లాడాలన్నారు. పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, చర్యలకు ఆదేశించాలని అన్నారు.

# రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా పని చేయాలి
-ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం
-రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే 23 ( తెలంగాణ పత్రిక )



రామగుండం నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం నియో జకవర్గంలో చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, మున్సిపల్ రోడ్ల అభివృద్ధి, రెవెన్యూ శాఖ పనులు, డ్రెయినేజీ నిర్మాణాలు, ఆర్ & బి, పంచాయతీరాజ్ శాఖ పనులు, 2బిహెచ్‌కే గృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ పని కూడా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, బి. గంగయ్య, సీపీవో రవీందర్, ఈఈ పీఆర్,ఆర్.డబి. ఈ.ఈ.భావ్ సింగ్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉద్యోగ సాధన మేళా








-ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే- 23 ( తెలంగాణ పత్రిక )

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 6వ రోజు “ఉద్యోగ సాధన మేళా” నిర్వహించారు శనివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ సాధన మేళా లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఉద్యోగ సాధనమేళా ఏర్పాటు చేసి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని టాస్క్, జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని,ఈ ఉద్యోగ అవకాశాలను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం, యూత్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచి పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ ప్రత్యేక మెమెంటోలను అందజేసి అభినందించారు. అదేవిధంగా, ఈ మెగా జాబ్ మేళాలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ. సురేష్ , జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి ఎం. రాజశేఖర్ , జి.ఎం డి.ఐ.సి కీర్తికాంత్ , టాస్క్, డీట్ అధికారి కౌసల్య, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ , వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, పీఈటీ కుమార్, పీఈటీ దుర్గాప్రసాద్, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్త ఆసరా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

-మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు పిలుపు
-జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం

మంగపేట, మే 23 (తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొత్తగా రెండు లక్షల ఆసరా పెన్షన్లను మంజూరు చేయనుందని మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క మరియు మంత్రివర్గ సహచరులు కలిసి ఈ నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగపేట మండల పరిధిలోని ప్రజలు గతంలో నిర్వహించిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో వివిధ కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన లబ్ధిదారులు వెంటనే తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి, ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ ఆసరా పెన్షన్ల పథకం కింద... వృద్ధాప్య పింఛను, వితంతు మహిళలు, వికలాంగులు (దివ్యాంగులు), ఒంటరి మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు.



ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని మంగపేట మండల ప్రజలందరూ వినియోగి ంచుకోవాలని చెట్టిపల్లి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# చెరువుల మట్టిని దోపిడీ నుంచి కాపాడాలి





-రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ పెద్ద చెరువును సిపిఎం పార్టీ నాయకులు సందర్శించారు. చెరువుల్లో వెలికితీస్తున్న రాగడి మట్టి రైతులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణలో రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. విలాసాగర్ పెద్ద చెరువుతో పాటు వరదవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి, చిట్కు చెరువుల నుంచి భారీగా మట్టిని వెలికితీస్తున్నారని, ఈ మట్టి రైతులకు “బంగారం” లాంటిదని వారు పేర్కొన్నారు. అయితే కొంతమంది అక్రమార్కులు, ఇటుక బట్టీల యాజమాన్యాలు పర్మిషన్ పేరుతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా తరలిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాల్సి ఉండగా, ఆ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి రాత్రి వేళల్లో కూడా మట్టి తరలింపు కొనసాగుతోందని తెలిపారు. పర్మిషన్ పొందిన లారీలతో పాటు అనుమతి లేని వాహనాల్లో కూడా మట్టి లోడింగ్ జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తున్న మట్టి కాంట్రాక్టర్లపై, అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ యజమానులపై సంబంధిత అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. చెరువుల మట్టిని అక్రమ రవాణాకు గురి కాకుండా కాపాడి రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంచ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 నాటికి పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలి

-విద్యుత్, ఇంటర్నెట్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలి
-పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ,ప్రతినిధి మే 23 ( తెలంగాణ పత్రిక)



పాలకుర్తిలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 10 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరంపాలకుర్తిలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 10 నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయ నిర్వహణకు అవసరమైన విద్యుత్, ఇంటర్నెట్, తాగునీటి తదితర మౌలిక సదుపాయాలను కూడా అదే గడువులో పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అధికారులు తరచూ పనులను పర్యవేక్షిస్తూ పనుల పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయ భవనం అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఈఈ పీఆర్ శంకరయ్య, తహసీల్దార్ సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ రాజేష్ ని సన్మానించిన పంచాయతీ పాలకవర్గం




దమ్మపేట, మే 23, తెలంగాణ పత్రిక

దమ్మపేట నూతన ఎస్.ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ ని శనివారం దమ్మపేట పంచాయతీ పాలక వర్గం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించి, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట ఎస్.ఐ గా చేసినప్పుడు దమ్మపేట మండలం నాకు సుపరిచితం అన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గంతో సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ వలన జరుగుతున్న ప్రమాదాలు, మితిమీరిన వేగంతో బైకు నడుపుతున్న యువతను అరికట్టే చర్యలు, ప్రమాదాలు జరిగే స్థలాలు, టర్నింగ్ల వద్ద బారికేడ్లు ఏర్పాటు, బెల్ట్ షాపుల వలన చుట్టూ ప్రక్క ఇండ్ల వారు పిర్యాదు చేస్తే తీసుకునే చర్యలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసే వాటి గురించి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర వాటి గురించి ఎస్సై చర్చించారు. ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీనివాసరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, తదితరులు ఎస్సై ని కలిసిన వారిలో ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



తంగళ్లపల్లి మండలం పాపాయిపల్లి, లక్ష్మీపూర్, చింతలఠాణా, చీర్లవంచ, గోపాల్ రావుపల్లి అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత తరలించారు.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు. వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.ధాన్యం లోడింగ్, మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఏపీఎం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇల్లంతకుంటలో వీఓఏల నిరవధిక సమ్మె



ఇల్లంతకుంట మే 23 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ)లు శనివారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు. కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని, ఎస్ఈఆర్పీ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని వీఓఏలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి, రూ.20 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. 58 ఏళ్లకు పదవీ విరమణ వయసు నిర్ణయించి రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా మాకు కనీస వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు. డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదు" అని వీఓఏలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు బాల్ సంఘం అధ్యక్షురాలు బంగారు అంజలి, కార్యదర్శి మహంకాళి ఉమారాణి, కోశాధికారి సహా మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

-లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-ఎస్ఐ వీరబాబు

తెలంగాణ పత్రిక చారకొండ మే 23



నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలోని కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా శనివారం సైబర్ నేరలపై ఎస్ఐ వీరబాబు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేస్తూ డబ్బులు కాళీ చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల ప్రజలు, విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. తమ ఫోన్లలో ఓటిపి, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి బంధువులకు స్నేహితులకు, ప్రజలకు వివరించాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వైబ్ సెట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులమని చెప్పి నేరస్తులు మీపై డ్రగ్స్ కేసు నమోదు అయిందని, అసాంఘిక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఎస్ఐ వీరబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుమల రావు. కానిస్టేబుళ్లు కొండల్ రెడ్డి, వేణు, నాయకులు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి పెంచిన కనీస వేతనాలు అమలు చేయాలి

-అప్పెరల్ పార్క్ గార్మెంట్ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు వెంటనే వర్తింపజేయాలని సిఐటియు డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెద్దూరు అప్పెరల్ పార్క్‌లో పనిచేస్తున్న గార్మెంట్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా పెంచిన కనీస వేతనాలను జూన్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో బి.వై. నగర్‌లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్మిక శాఖ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. నగర, మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల వారీగా నాలుగు కేటగిరీలుగా విభజించి కనీస వేతనాలను రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ పెరిగిన వేతనాలు జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. అయితే జిల్లాలోని పెద్దూరు అప్పెరల్ పార్క్‌లో పనిచేస్తున్న వేలాది మంది గార్మెంట్ కార్మికులకు కూడా మున్సిపల్ పరిధికి సంబంధించిన రెండో జోన్ వేతనాలు కేటగిరీల వారీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలని, పెరిగిన కనీస వేతనాలను యాజమాన్యాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ, జిందం కమలాకర్, దాసరి రూప, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం -- బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి, 1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాల యాల్లో POSH నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు. మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు. ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# వన మహోత్సవంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆద్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టబోయే పర్యావరణ వారం గురించి అడిగి తెలుసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి ప్లాంటేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని, స్థలాల గుర్తింపు చేసి ఉంచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని, మియావాకి ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్థలాల గుర్తించి.. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహోత్సవంలో భాగంగా నాటాలని పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలు ఇలా ఉన్నాయి. గ్రామీణ అభివృద్ధి శాఖకు 5,70,000, సిరిసిల్ల మున్సిపాలిటీకి 1,00,000, అటవీ శాఖకు 75,000, వేములవాడ మున్సిపాలిటీకి 50,000, వ్యవసాయ శాఖకు 25,000, ఎక్సైజ్ శాఖకు 20,000 ఉద్యానవన, నీటి పారుదల శాఖ 15,000 వేల చొప్పున, విద్యా శాఖ కు 10,000, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖకు 4,000 చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 2,000, పరిశ్రమల శాఖకు 1,000, మైనింగ్ శాఖకు 200.. మొత్తం 8,91,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, డీపీఓ షర్ఫుద్దీన్, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్ పి హెచ్ ఎస్1983-1984 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం రోజున హైదరాబాద్ లోని నేటివ్ సౌత్ రెస్టారెంట్ నార్సింగ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు గంద్ర ప్రవీణ్ రావు కోరుట్లపేట ఆధ్వర్యంలో దాదాపు 43 సంవత్సరాల తర్వాత బాల్య స్నేహితులు అందరు తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో సంతోషంగా గడిపినట్లు తెలిపారు వీరందరు మొదటి సారి తేది 15.12.2024 నాడు అపూర్వ సమ్మేళనం లింగన్నపేట లో జరుపుకున్నారు తిరిగి మళ్ళీ అపూర్వ సమ్మేళన సమావేశం జరుపుకోవడం సంతోషంగా ఉన్నదంటూ పాల్గొన్న అపూర్వ విద్యార్థులు తెలిపారు ఈసమావేశంలో ప్రవీణ్ రావు, బూస లక్ష్మణ్, లక్ష్మి ,పద్మ, శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రావు, ముక్తార్ తోపాటు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# చేరుకూరు -- ధర్మవరం రోడ్డు నిర్మాణం చేపట్టాలి: సీపీఎం డిమాండ్

-అటవీశాఖ అడ్డంకులు తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళన.
-ప్రభుత్వానికి ప్రజల కంటే కార్పొరేట్ శక్తులే ముఖ్యమా?
-సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు హెచ్చరిక.

వాజేడు తెలంగాణ పత్రిక, ప్రతినిధి: కీసరి ప్రసాద్, మే 22



చేరుకూరు నుండి ధర్మవరం వెళ్లే రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, ఇందుకు అడ్డుపడుతున్న అటవీశాఖ అభ్యంతరాలను నివృత్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు చేరుకూరు -- ధర్మవరం రహదారిని సందర్శించి, రోడ్డుపై ఉన్న గుంతలను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఈ రోడ్డు సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినప్పటికీ.. అటవీశాఖ అనుమతులు లేవనే సాకుతో పనులను అడ్డుకోవడం సరైంది కాదన్నారు.

-ఇసుక లారీలతో రోడ్డు ధ్వంసం..

ప్రభుత్వం ఇసుక రవాణాకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడంతో నిత్యం వేలాది లారీలు ఈ మార్గం గుండా ప్రయాణించి రోడ్డును పూర్తిగా ధ్వంసం చేశాయని రఘుపతిరావు విమర్శించారు. రోడ్డుపై భారీ గుంతలు పడటం, మార్గం ఇరుకుగా మారి పక్కకు వెళ్లేందుకు కూడా దారి లేకపోవడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా వెళ్లలేని నరకయాతన ఇక్కడి ప్రజలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.

-కార్పొరేట్లకు ఒక న్యాయం.. ప్రజలకు ఒక న్యాయమా?

గ్రామాల మధ్యలో చిన్నపాటి అటవీ భూమి ఉందనే నెపంతో ప్రజా ఉపయోగకరమైన రహదారి పనులకు అటవీశాఖ ఆటంకాలు సృష్టించడం విచారకరమన్నారు. కర్రేగుట్టల లాంటి ప్రాంతాల్లో బడా కార్పొరేట్ శక్తుల కోసమే రోడ్డు నిర్మాణాలకు సులువుగా అనుమతులు ఇచ్చే అటవీశాఖ.. సామాన్య ప్రజల అవసరాల కోసం అనుమతులు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతోంది? ప్రభుత్వానికి ప్రజల కంటే కార్పొరేట్ శక్తులే ముఖ్యమా?అని ఆయన నిలదీశారు.

-దశలవారీ పోరాటానికి పునుకుంటాం..

ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, అటవీశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అడ్డంకులను తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీగా ప్రత్యక్ష ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గార సదక్రిన్, గౌరారపు చంద్రశేఖర్, బలుసుపాటి నరేష్, మహేందర్, అల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం





-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో గతంలో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులకు విప్ ఆది శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తోందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు.రాష్ట్రంలో గ్రూప్-1, ఉపాధ్యాయ నియామకాలు సహా పలు ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టామని మరిన్ని ఉద్యోగ నియామకాలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని వారి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తు న్నామని, పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని, యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# పెండింగులో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

-జిల్లా కలెక్టర్, ఎన్పీడీసీఎల్ డీఈలకు సర్పంచ్ మల్లు గారి పద్మ వినతిపత్రం అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ-నర్సాగౌడ్ జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ (టీజీనపీడీసీఎల్) డీఈ అంజయ్య కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో అత్యవసరంగా అవసరమైన విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిపై ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, తక్కువ వోల్టేజ్ సమస్య పరిష్కారం, రహదారుల పక్కన ప్రమాదకరంగా ఉన్న తక్కువ ఎత్తు విద్యుత్ లైన్ల సవరణతో పాటు కొత్త కనెక్షన్ల మంజూరుకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రతిపాదించిన పనుల్లో గంభీరావుపేట వాగు నుండి శ్మశాన వాటిక వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు, కాకులగుట్ట, మడేలయ్య గుడి, గంగమ్మ గుడి, ప్రభుత్వ ఆసుపత్రి రహదారి నుండి శ్మశాన వాటిక వరకు విద్యుత్ సౌకర్యాల కల్పన, కాకులగుట్ట నుండి మహంకాళి అమ్మవారి గుడి వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు దుబ్బాక పోచమ్మ దేవాలయం వెనుకభాగం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు, సుభాష్ నగర్, న్యూ కాలనీలలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. దోసెల గూడెం కాలనీ నుండి తాల్ల ఎల్లమ్మ దేవాలయం వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కూడా వినతిలో పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, లూజ్ కనెక్షన్లు, రహదారుల పక్కన తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్ల వల్ల ప్రమాదాల ముప్పు ఉన్నందున వాటి ఎత్తు పెంచి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ పద్మ అధికారులను కోరారు ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి గ్రామ ప్రజలకు సురక్షితమైన, మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

# జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం

-బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత ముమ్మరం చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధించే అవకాశం ఉందన్నారు.శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 85 మందిపై, అలాగే మద్యం తాగి వాహనాలు నడిపిన 50 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, అందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వెలుతురు తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీనం చేసుకుని వాటి రద్దు కోసం సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాస్



తానూర్:23మే(తెలంగాణ పత్రిక)

తానూర్ మండలంలోని పలు గ్రామాల్లోచేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి పనుల వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణ సామగ్రి వినియోగం, పునాది పనులు, గోడల నిర్మాణం తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పీడీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు.అ ఈ కార్యక్రమంలో డీ ఈ దయానంద్, ఎంపీడీవో శ్రీధర్,ఏఈ మాహేష్, మండల అధికారులు , ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను తరలించండి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 23

జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు వింత చర్మ వ్యాధులతో సంచరిస్తున్నాయని, చిన్న పిల్లలను, వృద్ధులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని,పిల్లల మీద దాడులకు పాల్పడుతున్నాయని వాటిని వెంటనే తరలించాలని 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వీధి కుక్కలను తక్షణమే పట్టణం నుంచి తరలించాలని మున్సిపల్ కమిషనర్,చైర్మన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

# జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులతో ఆర్బిట్రేషన్ కార్యక్రమం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 23

జగిత్యాల కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ హియరింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గుమ్లాపూర్,మోహన్ రావుపేట, మేడిపల్లి గ్రామాలకు చెందిన మొత్తం 323 మంది అవార్డీల కేసులను విచారణకు తీసుకున్నారు. భూముల స్వాధీనంపై రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, పరిహారం అంశాలు, ఇతర సమస్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పలువురు పిటిషనర్ల తరపున న్యాయవాదులు హాజరై రైతుల అభిప్రాయాలను,సమస్యలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు.ఎన్ హెచ్ 63 నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించి మంచిర్యాల పీడీ తరపున అడ్వకేట్ హాజరై సంబంధిత వివరాలను వెల్లడించారు.హియరింగ్‌లో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డి పాల్గొని భూ స్వాధీన ప్రక్రియ,పరిహారం చెల్లింపుల అంశాలపై వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోరుట్ల ఎల్. జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ జి సెక్షన్ సూపర్డెంట్ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె ఉధృతి

## ధర్నా చౌక్‌ను ముట్టడించిన కార్మిక శక్తి

**-రేట్ పెంపు ఈఎస్ఐ కార్డులు మెటీరియల్ దొంగతనాల నివారణపై ప్రభుత్వానికి అల్టిమేటం**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మే 23,(తెలంగాణ పత్రిక)




రాష్ట్ర వ్యాప్తంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 8వ రోజుకు చేరుకుని మరింత ఉధృతమైంది. సెంట్రింగ్ రేట్‌ను రూ.51కు పెంచాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు అందించాలని, నిర్మాణ ప్రాంగణాల్లో జరుగుతున్న సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా కొండాపూర్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కొండాపూర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ధర్నా చౌక్ వరకు సాగింది. సుమారు 200 మంది సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు పాల్గొని ప్రభుత్వానికి తమ ఐక్యతను చాటిచెప్పారు. ర్యాలీ సందర్భంగా కార్మికులు నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యజమాని బలరాం యాదవ్ మాట్లాడుతూ, నిర్మాణ రంగానికి వెన్నెముకలా నిలిచే సెంట్రింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. పెరిగిన డీజిల్, ఇనుము, నిర్మాణ సామగ్రి ధరలకు అనుగుణంగా రేట్లు పెంచకపోవడంతో కాంట్రాక్టర్లు, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఈఎస్ఐ కార్డులు తప్పనిసరిగా అందించాలని, నిర్మాణ ప్రాంగణాల్లో జరుగుతున్న మెటీరియల్ దొంగతనాల వల్ల లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-కార్మికుల వేతనాలు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచిన నిర్ణయాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అభినందిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కార్మికుల కష్టాలను అర్థం చేసుకొని వారి వేతనాలను పెంచి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆర్ గ్యారంటీలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అధికార ప్రతినిధి వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకుడు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు మల్లేష్ చారి, శెట్టిపల్లి వెంకట్ రెడ్డి, అక్షయ గౌడ్ శేఖర్ గౌడ్ అరికెల సత్యనారాయణ, దుర్గా గౌడ్, బంజరవి, ముక్తా బాయ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తాం

**-బిజెపి పార్టీ మండల కన్వీనర్ బాలా గౌడ్**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని బిజెపి పార్టీ మండల కన్వీనర్ బాల గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాపు మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా వెల్దుర్తి మండల బిజెపి కన్వీనర్ నియామక పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పార్టీ ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు చేరవేస్తానని అన్నారు. గతంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని వెల్దుర్తి సర్పంచ్ గా గెలిపించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ నియోజకవర్గ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చష్ యాదవ్ మురళి యాదవ్ ఓ బి సి రాష్ట్రఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు ఈయన వెంట వెల్దుర్తి సర్పంచి దండం ఆదర్శ్ ఉన్నారు.

# తాళం వేసిన ఇళ్లనే టార్గెట్‌గా చేసుకున్న దొంగల ముఠా అరెస్ట్






**-భారీగా బంగారం, వెండి ఆభరణాలు, వాహనాలు స్వాధీనం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక

రాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 17.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 14.5 తులాల వెండి ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రెండు సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి మీడియా సమావేశంలో వెల్లడించారు. అరెస్టైన నిందితులు అడెపు రవి, సామల్ల బాలకిషన్, బోదాసు గోపి, వేముల సాయి చరణ్ రెడ్డి, గాజులవేణి అరుణ్ కుమార్, మూల అభిలాష్ కాగా, దొంగిలించిన ఆభరణాలను కొనుగోలు చేసిన రిసీవర్లుగా శీలం సంతోష్ రెడ్డి, కస్తూరి సాయితేజలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ వివరాల ప్రకారం సిరిసిల్ల బి.వై నగర్‌కు చెందిన అడెపు రవి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. పగటి సమయంలో పట్టణంలో రెక్కీ నిర్వహించి తన స్నేహితులతో కలిసి ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.అడెపు రవి గతంలో 18 దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాక మళ్లీ నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు. దొంగతనాల ద్వారా వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడపాలని భావించినట్లు పోలీసులు తెలిపారు.తేదీ 26-04-2026 నుంచి 21-05-2026 వరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు ఇండ్లలో రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదుతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, విశ్వసనీయ సమాచారంతో 23-05-2026 ఉదయం సిరిసిల్ల ఎల్లమ్మ సర్కిల్ వద్ద ఆటోలో వస్తున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను ముస్తాబాద్‌కు చెందిన కస్తూరి సాయితేజకు, వేములవాడకు చెందిన శీలం సంతోష్ రెడ్డికి విక్రయించినట్లు నిందితులు ఒప్పుకున్నారని తెలిపారు. వాటి ద్వారా వచ్చిన డబ్బును జల్సాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించారని చెప్పారు.నిందితుల వద్ద నుంచి బంగారం, వెండి ఆభరణాలు, నగదు, మోటార్ సైకిళ్లు, ఆటో స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు పోలీస్ సిబ్బంది పుల్కం శ్రీనివాస్, శ్రీకాంత్, మారుతి, రవి, నాంపెల్లి శ్రీనివాస్, నాగరాజులను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వ్యవసాయ అవశేషాల దహనంపై రైతులకు హెచ్చరిక





**-కాల్చితే ఆరోగ్యానికి హాని నేల సారానికి నష్టం**
**-ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23

వ్యవసాయ అవశేషాలను పొలాల్లో కాల్చివేయకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి విజ్ఞప్తి చేశారు. అవశేషాలను దహనం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు, నేల సార నష్టం, వాయు కాలుష్యం వంటి తీవ్ర ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. అవశేషాల దహనం వల్ల వెలువడే పొగ కారణంగా శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, కంటి సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే నేలలో ఉండే సూక్ష్మజీవులు నశించి, భూమి సారవంతత తగ్గిపోవడంతో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. అవశేషాల దహనం వలన వాయు కాలుష్యం పెరగడంతో పాటు రహదారులపై పొగమంచు ఏర్పడి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అవశేషాల దహనాన్ని నిషేధించిన నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. భూ సంబంధిత సబ్సిడీలు, పంట బీమా సదుపాయాలపై కూడా ప్రభావం పడవచ్చని తెలిపారు. రైతులు అవశేషాలను కాల్చివేయకుండా ట్రాక్టర్ రోటవేటర్ సహాయంతో నేలలో కలపడం, మల్చింగ్, స్ట్రా మేనేజ్‌మెంట్ యంత్రాలనువినియోగించడం, కంపోస్ట్, బయోగ్యాస్, పశువుల మేతగా ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు. పచ్చి ఎరువులుగా వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. "అవశేషాలు కాల్చితే నష్టం -- నిర్వహిస్తే లాభం" అనే నినాదంతో రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భూమిని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి రైతు బాధ్యతగా



వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా రైతు శ్రేయస్సే తమ లక్ష్యమని, రైతుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తెలిపారు.

# ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం





జగిత్యాల మే 22 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా జాతీయ హరితదళం మరియు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో బాగంగా పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ కాలనీ లో కొనసాగుతున్న వేసవి శిబిరం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా హరితదళం కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి గారలు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, నీరు-విద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అలాగే ఒక్కో విద్యార్థి తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకే అప్పగి స్తున్నట్లు తెలిపారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ పక్షాన ప్రశంసా పత్రాలు, బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, ప్రభాకర్, సమ్మర్ క్యాంప్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మా తండ్రి కొనుగోలు చేసిన భూమి, మేము కాస్తులో ఉన్న భూమిని అక్రమంగా తన పేరునమార్చుకున్నరెవెన్యూ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి






**-మాసాయిపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన కుటుంబ సభ్యులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని పోతినపల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య తండ్రి,కీ.శే.పెంటయ్య ఎస్సీ మాదిగ గ్రామం, పోతినపల్లి,మా తండ్రి పెంటయ్య మా గ్రామంలో గల సర్వే నెంబర్ 203 లో 0-25 గుంటల భూమిని 1993 మా తండ్రి కొనుగోలు చేసినాడు అప్పటి నుండి మేమే కాస్తు చేస్తు కబ్జాలో ఉన్నాము. అని ఈ భూమిని కొద్ది రోజుల క్రితం మా గ్రామానికి చెందిన చెందిన,మా పాలి వ్యక్తి రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తున్న బర్రె బాబు అక్రమంగా మాకు తెలియకుండా తన పేరున రికార్డుకు నమోదు చేయించుకున్నాడు అని.ఈ విషయం విచారణ జరిపిభూమిని అక్రమంగా తన పేరు పై నమోదు చేయించుకున్న బర్రె బాబుని సస్పెండ్ చేసి మాకు తగున్యాయం చేయగలరని మాసాయిపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు కుటుంబ సభ్యులతో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేష్ మాదిగ మండల ఎమ్మార్పీఎస్ బాస్కర్ మాదిగ, బాలు మాదిగ తదితరులు మద్దతు తెలిపారు. ఈ భూవివాదంపై తహసీల్దార్ జ్ఞాన జ్యోతిని వివరణ కోరగా సానుకూలంగా స్పందించి విచారణ జరిపితగు న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# రైతును రాజు చేసిన ఘనత కేసిఆర్ దిదైతే రైతులను అరిగోశపెట్టిన నాయకుడు రేవంత్ రెడ్డి





**-జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల మే 23 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఆలూరు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ నాయకులు మరియు రైతులతో కలిసి పరిశీలించిన జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**-ఈ సందర్భంగా మాట్లాడుతూ....**

అధికారుల నిర్లక్ష్యం వల్లనే కల్ల ల్లో ఎక్కడి ధాన్యం అక్కడె పేరుకుపోయిందని అన్నారు.గ్రామంలోని రైతులు కొనుగోలు చేయాలని ధర్నా చేసిన కూడా ఇక్కడున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని దీన్నిబట్టి ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు లేదు అనే సమేత లాగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని అమ్ముకోవడం ఇంకో ఎత్తు అవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి వెన్నెము కైనటువంటి రైతును రాజు చేసిన ఘనత కెసిఆర్ ది అని,తెలంగాణ ఒక దేశానికి అన్నపూర్ణగా ఉన్నది అని అంటే అది కేసీఆర్ వల్లే అని అన్నారు.నెత్తి మీద ఎండ మరోవైపు కళ్లలో వడ్లు ఉన్నాయని రైతు పరిస్థితి అన్నమో రామచంద్ర లాగా ఉందని వర్షాలు తొందరగా వచ్చే అవకాశం ఉన్నందున రైతులు భయం గుప్పెట్లో పెట్టుకుని ఉంటున్నారని అన్నారు. రైతును రాజు చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, పంట చేతికొచ్చి అమ్ముకునే సమయమైన కూడా రైతుబంధు ఇంకా పూర్తిగా వేయలేదని రైతుబంధు సంగతేమో గాని చేతికొచ్చిన పంట కొనుగోలు చేయాలని రైతులు వేడుకుం టున్నారని అన్నారు. మేము వడ్లు కొంటున్నాం ప్రణాళికతో ఉన్నామని పేపర్ ప్రకటనలే తప్ప క్షేత్రస్థాయిలో పని జరగడం లేదని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో ఒక ప్రణాళిక బద్ధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన నాయకుడు కేసీఆర్ అయితే రైతులను అరిగోస పెడుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.ప్రజా పాలన ప్రగతి పాలన అని దేనికి జరుపుకుంటున్నారు. కళ్ళలలో ఉన్న వడ్లు కొనుగోలు చేయనందుకు ప్రజా పాలన సంబరాలు జరుపుకుంటున్నార. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా దాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.ప్రజా పాలన పేరిట దరఖాస్తులతో ప్రజలను మభ్యపెడుతూ ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని ఎక్కడ వడ్లు ఉన్నాయో త్వరగా కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బర్కాం మల్లేష్,ఆనంద్ రావు, సుధాకర్, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి,సర్పంచ్ లు స్వామి రెడ్డి, గంగాధర్, నాయకులు వీణ చాంద్, మల్లారెడ్డి జగదీశ్వర్ రెడ్డి,ఆడెపు క్రిష్ణ, నందు నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ ధరల పెంపు సామాన్యులపై పిడుగు

**-శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ గౌటే**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23

పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు సామాన్యుల పాలిట పిడుగు పాటు వంటిదని శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే శనివారం రోజున పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను అడ్డగోలుగా పెంచడం సామాన్యుల నడ్డి విరిచారని మండి పడ్డారు ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని అన్నారు. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ పెంచడం పట్ల మండి పడ్డారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. తప్పుడు నిర్ణయల మూలంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని.యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. పదేళ్లుగారూపాయి విలువ పతనమవుతూ వస్తోందని. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో



ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకు పడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించు కుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి రాగానే ధరలు మూడు రూపాయల పైభాగాన్ని పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని. ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని గణేష్ గౌటే డిమాండ్ చేశారు.

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మెన్ గా దూమల రాజ్ కుమార్

జగిత్యాల మే 23 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా దూమల రాజ్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య వారికి నియామక పత్రం అందచేశారు.అనంతరం దూమల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య గార్లకు, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు., ప్రజా పాలనా ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సీతంపేట-రాఘవాపురం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

**-రూ.5.54 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, మే 23:(తెలంగాణ పత్రిక )



సుజాతనగర్ మండలంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలో మొత్తం రూ.5.54 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతంపేట-రాఘవాపురం గ్రామాల మధ్య ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు రూ.4.75 కోట్ల వ్యయంతో ప్రారంభమైనట్లు తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. అలాగే రెడ్డిపాలెంలో రూ.34 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని, రూ.45 లక్షలతో నిర్మించిన ఎంఆర్సి భవనం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి పల్లెల రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపిడివో భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుప్తా, విద్యుత్ ఏఈ కిషన్, ఏడిఈ రవికుమార్, సీఐ వెంకటేశ్వర్, పీఆర్ ఏఈ రాజు, డీఈ నాగేందర్, ఎంఈఓ లీలా, ఎస్ఐ రమాదేవి, వ్యవసాయ శాఖ అధికారి నర్మదతో పాటు స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టియుడబ్ల్యూజే లక్ష్యం

**-నూతన బాధ్యులకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా నాయకులు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక




వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనకే టియుడబ్ల్యూజే కట్టుబడి పనిచేస్తోందని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్‌గా సయ్యద్ రసూల్, ఎలక్ట్రానిక్ మీడియా సెక్రటరీగా అడ్డగట్ల మల్లికార్జున్, టియుడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా కమటాల విజయ్ కుమార్లను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. నూతనంగా నియమితులైన బాధ్యులకు జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు చల్లటి నీటి పంపిణీ

-గూడ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విధుల్లో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసులకు చల్లటి తాగునీటిని అందజేసినట్లు గూడ అంజిరెడ్డి తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను అభినందిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకు నేందుకు చల్లటి వాటర్ బాటిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గూడ అంజిరెడ్డి మాట్లాడుతూ సమాజ శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కష్టపడుతున్నారని, వారికి తోడ్పాటుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పోలీసు సిబ్బంది కూడా ఈ సహకారానికి గూడ అంజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

-ఎస్ ఐ అనిల్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే16



ప్రజలు విలువైన బంగారు ఆభరణాలు ధరించి రాత్రి వేళలో ఇండ్లకు తాళాలు వేసి ఆరు బయట, డాబాల పైన పడుకోవడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని శనివారం గంజిరావుపేట ఎస్సై అనిల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోనీ ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, విలువైన ఆభరణాలను, ఇంట్లో ఉంచి తాళం వేసి, రాత్రి వేళలో ఆరుబయట నిద్రించడం అంత మంచిది కాదని అలా చేస్తే ఇంకా ఎక్కువ దొంగతనాలు జరగడానికి ఎంతో ఆస్కారం ఉంటుందని, అలా చేయకూడదని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళలో గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన పీడీ



ముధోల్: 23మే(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. శనివారం మండలంలోని విట్టోలి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో కొనసాగుతున్న ఇండ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధంగాచేసుకోవాలన్నారు. విడతల వారీగా అకౌంట్లలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని సూచించారు. ఈయన వెంట సర్పంచ్ రుచిత - దిగంబర్, డి ఈ దయానంద్, ఏఈ మనోజ్, పంచాయతీ కార్యదర్శి అనూష తోపాటు తదితరులున్నారు.

## ఘనంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ మురళి యాదవ్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి//మే 23:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో బీసీ జేఏసీ కోకన్వీనర్ యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం మిర్యాలగూడలోని బీసీ భవన్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై మురళి యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి శాలువ, పూలదండతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఆస్లాం, దాసరాజు జయరాజు, జవ్వాజి సత్యనారాయణ,నర్సయ్య, అల్లి వెంకన్న, ఈశ్వర్, వెంకటరమణరెడ్డి, కేపి రాజు, బోలిశెట్టి భద్రయ్య, మొండికత్తి లింగయ్య, సైదులు, మహేష్ యాదవ్, కొండ రాంబాబు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, దిల్వార్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాలు పొందడమే కాదు.. ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి







-జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక


ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం సమృద్ధితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఉద్యోగాలు పొందే స్థాయి నుంచి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా "ఉద్యోగ సాధన" అంశంతో జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో పాటు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత కేవలం విద్యార్హతలతోనే కాకుండా నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ప్రభుత్వం యువత కోసం అనేక ఉపాధి, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందని, వాటిని వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన RSETI, ATC, ITI, TIDES, TASK సంస్థలు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ పరిజ్ఞానం, స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా విస్తృత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ యువత జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పకుండా సాధించవచ్చని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ కాలంలో యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో 25 ప్రైవేట్ కంపెనీలు, శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్‌డీఎం మల్లికార్జున రావు, యువజన & క్రీడా శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మైనారిటీ శాఖ అధికారి భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి బస్టాండ్ వద్ద ప్రమాదకర మూలమలుపు

-రోడ్డు వెడల్పు చేసి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రమాదకర మూలమలుపు గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. రహదారి సరిగా కనిపించకపోవడం, మలుపు చాలా ఇరుకుగా ఉండటంతో బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ వద్ద ఉన్న ఈ మూలమలుపు కారణంగా ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒక్కసారిగా కనిపించడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, విద్యార్థులు, వృద్ధులు రహదారి దాటేటప్పుడు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. మలుపు వద్ద చెట్లు, ఇతర అడ్డంకులు ఉండటం వల్ల రహదారి స్పష్టంగా కనిపించడంలేదని, దీంతో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కూల్ సమయాల్లో మరియు బస్సుల రద్దీ సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మూలమలుపు వద్ద రోడ్డు వెడల్పు చేయడంతో పాటు అవసరమైన చోట చెట్ల తొలగింపు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేస్తే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## యూరియా వాడకాన్ని నియంత్రించి,పంట పొలాల ను కాపాడండి

-వీణవంక మండల ఎ వో గణేష్

వీణవంక ప్రతినిధి, మే 23(తెలంగాణ పత్రిక ).



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ' తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల 'వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి ,'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో గల రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుంది. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ,ప్రధాన శాస్త్రవేత్త కోఆర్డినేటర్ ' డా. ఎ. విజయ భాస్కర్', ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంతో పాటు ఆరు అంశాలైనా తక్కువ యూరియా వాడండి -సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి- నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి , మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు, సాగు నీటిని ఆదా చేయండి -భావి తరాలకు అందించండి, ,'తప్పనిసరిగా పంట మార్పిడి - సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి. పర్యావరణాన్ని కాపాడండి, యాసంగిలో వరి కోసిన కొయ్యలను కాల్చద్దు, తొలకరి వర్షాలు పడగానే పచ్చిరొట్ట పంటలైన పెసర , జనుము, జీలుగా వేసి పూత దశలో దున్నుకోవాలి అని రైతులకు తెలిపారు. అలాగే రైతుల యొక్క ముఖ్యమైన ప్రశ్నలకు సమాదానాలు తెలిపారు . నెల రోజుల నుంచి వీణవంక మండలము లోని వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రవణ్, 60 మంది అభ్యుదయ రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఎక్సెలెన్స్ అవార్డు స్వీకరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





జగిత్యాల మే 23 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

వైద్యరంగంలో ప్రతిభ చూపిన వారికి జి తెలుగు న్యూస్ పురస్కారాలు జి తెలుగు న్యూస్ హెల్త్ కేర్ 2026 ఎక్సెలెన్స్ అవార్డ్స్ ముఖ్యఅతిథిగా హాజరై పురస్కారాలు ప్రధానం చేసిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఎక్సెలెన్స్ అవార్డు స్వీకరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

# బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి

## సందర్భంగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరం విజయవంతం







తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేలింగంపల్లి మే 23.

హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్‌పేట్‌లో ఉన్న (BLY )బిఎల్ వై హోమ్స్ వద్ద ప్రముఖ సంఘసేవకులు కీర్తిశేషులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు మరియు ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులచే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యానికి సంబంధించిన పలు రకాల వైద్య పరీక్షలు, సలహాలు అందించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు లేదా ప్రమాదాల బారిన పడిన వ్యక్తుల ప్రాణాలను కాపాడేందుకు సీపీఆర్ (CPR) ఎలా చేయాలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్ ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను ఎలా రక్షించవచ్చో వైద్య నిపుణులు ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ((BLY)బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బోయిని లక్ష్మయ్య యాదవ్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బోయిని శ్రీకాంత్ యాదవ్, మల్లేష్ యాదవ్, రాజేష్ యాదవ్, నాగుల్ పటేల్, దివాన్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, శ్రీశైలం కురుమ, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, నాగులు పార్నంది, పాలెం శీను, సత్యనారాయణ రాజు, సురేష్ యాదవ్, రాజు ముదిరాజ్, శివ కురుమ, మహేష్ గౌడ్, ఆంజనేయులు చౌదరి, రామారావు, సుబ్బారావు అనేక మంది ప్రముఖ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

## ఐకేపీ సెంటర్ల తనిఖీ చేసిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్





మాడ్గులపల్లి//నల్గొండ //మే 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ మాడ్గులపల్లి మండలం లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా సరే, 'కటింగ్' తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఐకేపీ ఏపీఎం ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక మంత్రి వివేక్ శ్రామిక బంధువులు

-నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, మే 23(తెలంగాణ పత్రిక);

శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కార్మికుల కనీస వేతనాలను పెంచి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి శ్రామిక బంధువులుగా మారారని సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కొనియాడారు. శనివారం పాలమాకులలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంత రావు ఫోటో ప్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఎదురు చూసిన కార్మిక వర్గానికి కనీస వేతనాలను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తియ్యటి వార్త చెప్పిందన్నారు. దాదాపు 12 సంవత్సరాల తర్వాత కనీస వేతనాలపై సమగ్ర సవరణ చేపట్టి, శ్రామికుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని 1.11 కోట్లకు పైగా కార్మిక కుటుంబాలకు నేరుగా లాభం చేకూరుతుందన్నారు. పెరిగిన ధరలు, ఆకాశాన్నంటిన జీవన వ్యయంతో కార్మికులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. జీవన వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగినా వారికి ఇప్పటి వరకు అందుతున్నది పాత వేతనాలే అని చెప్పారు. అసంఘటిత రంగాల్లో పనిచే సే కార్మికుల జీవితం చేతికి వచ్చినది నోటికి సరిపోని స్థితికి చేరిందన్నారు. ఇలాంటి సమయంలో మానవీయ కోణంలో సమస్యను చూసి ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా కార్మిక శాఖ మంత్రి వివేక్ కృషి చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఉపాధి రంగాలకు కొత్త వేతన నిర్మాణం తీసుకురావడం ద్వారా 'కార్మి కుల శ్రమకు తగిన గౌరవం' అనేభావనకు ప్రభు త్వం కొత్త అర్థం చెప్పిందన్నారు. నైపుణ్యం లేని కార్మికులకు దాదాపు 35 శాతం వరకు వేతన పెంపు ఇవ్వడం చిన్న విషయం కాదన్నారు. అర్ధ నైపుణ్యం, పూర్తి నైపుణ్యం, అత్యంత(విశిష్ట) నైపుణ్యం కలిగి వర్గాలకు కూడా గణనీయమైన వేతన పెంపు ప్రకటించడం ద్వారా ప్రభుత్వం ప్రతి శ్రామిక కుటుంబానికి భరోసా కల్పించిందన్నారు. వేతన పెంపు నిర్ణయంలో ప్రభుత్వం సమతుల్యత వచ్చిందన్నారు. ఒకవైపు కార్మికుల సంక్షేమంమరోవైపు పరిశ్రమల అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమల ప్రతినిధులు, కోర్టు కేసులు, పొరుగు రాష్ట్రాల వేతనాలు, ద్రవ్యోల్బణ పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ప్రజల ప్రభుత్వం అంటే ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందనే అభిప్రాయం కార్మిక వర్గంలో వ్యక్తమవుతోందని తెలిపారు. ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా, శ్రామికుల జీవన ప్రమా ణాలు మెరుగుపడాలనే సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి కార్మిక ఉద్యమంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.



కార్మికులతో వారి కుటుంబానిది పేగుబంధమని తెలిపారు. ఆయన తండ్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడిన నాయకుడని చెప్పారు. సింగరేణి నుంచి సిర్పూర్ వరకు కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తుంటుందన్నారు. అదే కుటుంబం నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామి కార్మికశాఖ మంత్రిగా శ్రామికులకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడం కార్మిక వర్గంలో కొత్త నమ్మకాన్ని పెంచుతుందని తెలియజేశారు. సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలకు వేతన పెంపు అద్దం పడుతోందని తెలిపారు. తెలంగాణలో కార్మికుడి చెమటకు విలువ ఉందనే భావన ఈ నిర్ణయంతో బలపడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజు రాములు, సందెబోయిన తిరుపతి, పొల్ల రాజు, సుద్దాల మహేందర్, వర్దోలు సంతోష్, బస్వరాజు స్వామి, ఎండీ యాకుబ్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు రూ.రెండు లక్షల విరాళం

-బెజుగం నర్మద,రవీంద్ర ప్రసాద్ దంపతుల సాయం

నంగునూరు, మే 23(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లితో పాటు తిమ్మాయిపల్లి మధిర భాషా గూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తిమ్మాయిపల్లిలోని చింత గుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతులు రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించారు. రాజగోపాలపేట ఎస్సై వివేక్, తిమ్మాయిపల్లి సర్పంచ్ చేర్యాల రాజు అభ్యర్థన మేరకు రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం చింత గుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయ నిర్వాహకుల ద్వారా ఈ డబ్బులను గ్రామ సర్పంచి చేర్యాల రాజుకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు, ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, చల్లారం రమేశ్ రెడ్డి, జింకల కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలి

- వంగ రాజేశ్వర్ రెడ్డి, యువ పారిశ్రామిక వేత్త



నంగునూరు మే 23(తెలంగాణ పత్రిక):




గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లో జరిగిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.పదివేలు విరాళం అందించారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో దేవాలయాల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ ముందుండే వంగ రాజేశ్వర్ రెడ్డి సేవా కార్యక్రమాలను గ్రామస్తులు ప్రశంసించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్, రాంపూర్ వార్డు సభ్యుడు, ముదిరాజ్ సంఘ సభ్యులు శ్రీనివాస్, వెంకటేశ్, యాదగిరి, గోవిందారం రవి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

-నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మే 23 (తెలంగాణ పత్రిక):






రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ చంద్రకళ తో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజినల్ రింగ్ రోడ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ పెద్ద ప్రాజెక్టును మన జిల్లాలో రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల ద్వారా వెళ్తుందని భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ చేయాలని రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వారికి వివరించాలి. ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి నష్టపరిహారం అందిన తర్వాత వారి నుండి భూమి రెవెన్యూ అధికారులు అధీనంలోకి తీసుకోవాలి. ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సేకరణ పూర్తి చేసిన నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం వారికి అప్పగించాలని ఆదేశించారు.

## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

-భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్, ఐఏఎస్
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక

భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఐఏఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 40వ రోజు ఉచిత పెరుగన్నం పంపిణీ... ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ ప్రతినిధి//మే 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ నందు ప్రతీ రోజు 3వేల మందికి శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పెరుగన్నం పంపిణీ 40వ రోజు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని పెరుగన్నం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు వేసవికాలం ఉపసమనం కోసం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభమైన ఈ ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు కొనసాగుతుందని అన్నారు. ప్రతిరోజు దాదాపు 3వేల మందికి పైన ఈ పెరుగన్నం పంపిణీ చేస్తునట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పండ్లు కొనడానికి వచ్చి పదివేలు మాయం చేశాడు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి శనివారం అంగట్లో ఓ వ్యక్తి మామిడి పండ్లు కావాలని బేరం చేసి రంగు రాజవ్వకు (60) మతిస్థిమితం లేకుండా చేసి పెట్టెలో ఉన్న పదివేల రూపాయలు మాయం చేశాడు. బాధితురాల వివరాల ప్రకారం... గత కొద్ది రోజులుగా గొల్లపల్లి బస్టాండు ఆవరణంలో మరియు శనివారం అంగట్లో మామిడి పండ్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తుంది, మామిడి పండ్లు అమ్మిన మరియు కొనుగోలు చేయడానికి ఉంచుకున్న డబ్బులు తన పెట్టెలో వేసి ఉంచింది ,ఈరోజు సుమారు 04:30 నిమిషాలకు ఒక వ్యక్తి మామిడి పండ్లు కావాలని వచ్చి రాజవ్వ కు మతిస్థిమితం లేకుండా చేసి, తన వద్ద ఉన్న నిమ్మకాయలు రాజవ్వకు ఇచ్చి మళ్లీ వస్తానని పెట్టెలో ఉన్న 10000 రూపాయలు ఎత్తుకెళ్లాడు, కొద్దిసేపటి తర్వాత సృహలోకి వచ్చిన రాజవ్వ పెట్టెలో చూసేసరికి పదివేల రూపాయలు కనిపించకపోవడంతో లబోదిబోమంటూ,బోరున విలపించింది, వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది, పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరా ఆధారంగా దొంగను పట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.

# జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న,చోరీకి గురైన 117 మొబైల్ ఫోన్స్ బాధితులకు అందజేత

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 23

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 117 మొబైల్ ఫోన్లను సుమారు 23 లక్షల విలువగల వాటినీ స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1838 3,67,60,000 లక్షల విలువగల ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సీఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సిఈఐఆర్ టీం ను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు.




# నాణ్యతతో బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయాలి





-పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు 12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలు
-వేసవి తీవ్రత దృష్ట్యా కార్మికుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
-పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే-23 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు 12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలయ్యాయని, వాటితో పాటు ప్రస్తుతం మట్టి పోసే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని, పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా పనులు నిర్వహిస్తున్న కార్మికులకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో ఈ ఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్,సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. ఆదుకుంటాం : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

నిజామాబాద్ మే 23( తెలంగాణ పత్రిక )

ఈ నెల 19న ఆకస్మికంగా సంబంధించిన గాలివాన బీభత్సంతో మోపాల్ మండలం మంచిప్ప, బైరాపూర్ గ్రామాల్లో జరిగిన నష్టాన్ని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన నష్టాన్ని, ఇండ్లు కోల్పోయిన బాధితులను ఇంటికి వెళ్లి పలకరించి.. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని అభయం ఇచ్చారు. మంచిప్ప లో 16 బైరాపూర్ లో 16 నష్టపోయిన కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇండ్లు కోల్పోయిన బాధితులు ఎమ్మెల్యే వద్ద బావోద్వేగానికి గురికాగా.. ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకు ంటుందని భరోసా కల్పించారు.విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ సంబంధిత అధికారులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందేలా అధికారులు త్వరితగతిన పనిచేయలేని ఆదేశం చారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా సంభవించినసంఘటనలో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామన్నారు. ఈ నెల 19 న గాలివాన బీభత్సం విషయం తెలుసుకొని తక్షణమే అధికారులతో , స్థానిక గ్రామ సర్పంచ్ తో ఫోన్లో మాట్లాడడం జరిగిందన్నారు. ఎన్నారై అడ్వైజరీ కమిటీ లో సభ్యుడిగా ఏపి పర్యటనలో ఉండడం కారణంగా తక్షణమే రాలేకపోయానని తెలిపారు. ఈ సంఘటనలో మంచిప్ప లో 16 ఇండ్లు దెబ్బతినగా అందులో 12 పాక్షికంగా మిగతా 4 తీవ్రంగా దెబ్బతిన్నాయని వారికి పరిహారం అందిస్తామన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. తక్షణ సహాయంగా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. బాధితులు ఎవరు అధైర్యపడొద్దని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



-మంచిప్ప, బైరాపూర్ లో ఇందిరమ్మ ఇళ్లకు మహర్దశ

ఇప్పటికే మంచిప్ప లో 53 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా అందులో 48 గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నాయన్నారు. అటు బైరాపూర్ లో 21 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా 13 గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నట్లు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో వంద శాతం అర్హులైన వారికి మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోపాల్ సాయరెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ సింగ్ , మంచిప్ప సర్పంచ్ గంగామణి-రాజేష్, బైరాపూర్ సర్పంచ్ కేతావత్ శాంత-వసంత్, స్థానిక ఎమ్మార్వో,హౌసింగ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు , ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

# ఆ కుటుంబాలకు రూ.4లక్షల సాయం





తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 23,

భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. వడదెబ్బతో ఇప్పటికే 13 మంది ప్రాణాలు కోల్పోవడంతో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. రాబోయే మూడు రోజులు పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉండబోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. చనిపోయిన కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించారు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాంతెలంగాణ వ్యాప్తంగా భానుడు భగభగలాడుతున్నాడు. రికార్డు స్థాయి గరిష్ఠ ఉష్ణోగ్రతలతో రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలందరూ రాబోయే మూడు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని సూచించారు. రాష్ట్రంలో ఎండలు, తీవ్ర వడగాలుల పరిస్థితులపై మంత్రి సచివాలయంలో అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారువడదెబ్బకు 13 మంది బలి..రాష్ట్రంలో వడగాలుల తీవ్రత ఎంత దారుణంగా ఉందో కలెక్టర్లు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 13 మంది మరణించినట్లు అధికారికంగా నిర్ధారణ అయింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా: అత్యధికంగా నలుగురు మృతి. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు: ముగ్గురు చొప్పున మృతి. జోగులాంబ గద్వాల, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలు: ఒక్కొక్కరు చొప్పున మృతి. వడదెబ్బతో మరణించిన బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు యుద ్ధప్రాతిపదికన ప్రభుత్వ చర్యలుపరిస్థితి తీవ్రత దృష్ట్యా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెడ్ జోన్ల గుర్తింపు: అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి, అక్కడి ప్రజలను మైకుల ద్వారా ముందస్తుగా అప్రమత్తం చేయాలి.ఉచిత మజ్జిగ, ORS కేంద్రాలు: ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో చలివేంద్రాలతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్, ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి. వైద్య సిబ్బంది అలర్ట్: వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచాలి.కలెక్టర్ల పర్యవేక్షణ: వడగాలుల తీవ్రతపై అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యక్తిగతంగా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. మూగజీవాలకూ తాగునీరు మానవులతో పాటు ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న పక్షులు, జంతువుల ప్రాణాలను కాపాడటం మన బాధ్యతని మంత్రి గుర్తుచేశారు. అటవీ ప్రాంతాల్లో, గ్రామాల్లో నీటి తొట్టెలు, మట్టి కుండల ద్వారా మూగజీవా లకు తాగునీటి వసతి కల్పించాలని స్వచ్ఛంద సంస్థలకు, అధికారులకు పిలుపునిచ్చారు.

## వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర:కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మే 23 హైదరాబాద్

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.శనివారం బోయిగూడ లోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు.2022 లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు.ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని,యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణ స్టార్టప్స్,యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఐఓటి వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు.చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకు న్నాయన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు.2014 కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా,ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు.మైనింగ్,ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.


## రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి:మంత్రి సీతక్క



మే 23 న్యూస్ డెస్క్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన,సామాజిక భద్రత, విద్యా పురోగతి, జీవనోపాధి బలోపేతం లక్ష్యంగా ఈ వారోత్సవాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. మహిళా వారోత్సవాల నిర్వహణ, కార్యక్రమాల షెడ్యూల్, ఏర్పాట్లపై రాష్ట్ర సచివాల యంలో మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఇది మహిళల ఆర్థిక శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొంది ంచినట్లు అధికారులు వెల్లడించారు.ఈ నెల 25న నిర్మాణం పూర్తయిన 100 గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో కొత్త భవనాల నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించనున్నారు.82 అంగన్‌వాడీ కేంద్ర భవనాల ప్రారంభోత్సవం, ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ, జిల్లా స్థాయి లోన్ మేళాలు కూడా జరుగనున్నాయి. 26వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడిచే 553 ఆర్టీసీ బస్సులను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. హైదరాబాద్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించడంతో పాటు "బాల్య వివాహం బతుకు ఆగం" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 27వ తేదీన మహిళా భద్రత, పోక్సో చట్టంపై అవగాహన సదస్సులు, లోకల్ కమిటీలు, ఇంటర్నల్ కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. 28వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా అధికారిక కార్యక్రమాలు ఉండవని తెలిపారు.29వ తేదీన మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇన్క్యుబేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు మానవ అక్రమ రవాణా నిరోధక విధానాన్ని ఆవిష్కరించనున్నారు.జిల్లా స్థాయిలో మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, మండల సమాఖ్య సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన "అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమం, చిన్నారులకు యూనిఫార్మ్‌ల పంపిణీ, మహిళల అక్షరాస్యత పెంపొందించేందుకు చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమ విజయోత్సవాలు నిర్వహించ నున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపేలా, మహిళా సాధికారతకు కొత్త దిశానిర్దేశం చేసేలా మహిళా వారోత్సవాలను నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

### మూడు వాహనాలతోనే సచివాలయానికి సీఎం రేవంత్



తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 23,

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి తన కాన్వాయ్ వాహనాలను భారీగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ వాహనాల ఇంధన వినియోగాన్ని, ఖర్చులను తగ్గించాలనే సంకల్పంతోనే ఈ ముందడుగు వేశారు. సీఎం ప్రయాణించే సమయంలో రూట్ క్లియరెన్స్ పేరిట సాధారణ ట్రాఫిక్‌ను గంటల తరబడి ఆపకుండా, సామాన్య ప్రజల వాహనాలతో పాటే ప్రయాణించిన సీఎం కాన్వాయ్ సీఎం భద్రతా కాన్వాయ్‌లో అత్యంత కీలకమైన 'జామర్ వాహనాన్ని' కూడా ఈ ప్రయాణంలో పక్కన పెట్టడం విశేషం.

### కొదురుపాకలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు ఘన సన్మానం

-జోగినపల్లి వెంకటరామారావు ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బోయినిపల్లి ప్యాక్స్ చైర్మన్ జోగినపల్లి వెంకటరామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ అభినందన సభకు గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రజక సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు సువీన్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకత్వం, నిబద్ధత, విద్యావంతుడైన వ్యక్తిగా సువీన్ యాదవ్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేసే దిశగా సువీన్ యాదవ్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కొమ్మనబోయిన సువీన్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని మండల అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

### మండే ఎండలకు పశువులు,పక్షులు విలవిల




మే 23 న్యూస్ డెస్క్ తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో గత రెండు,మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి భగభగలకు కొన్ని ప్రాంతాలలో వడదెబ్బలు తగిలి జనాలు మరణిస్తున్నారు. కేవలం మనుషులే కాకుండా పశువులు, పక్షులు కూడా ఎండ తీవ్రతకు ప్రాణాలు కోల్పోవడం కలచి వేస్తుంది,శనివారం మెదక్ జిల్లా తూప్రాన్ లో మండే ఎండలకు ఓ రైతుకు సంబంధించిన ఎద్దు మరణించింది.అలాగే కరీంనగర్ జిల్లా హుజరాబాద్ మండలం పరిధిలోని బోర్నపల్లి శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఎండ తీవ్రతను తట్టుకోలేక రామచిలుకలు రోడ్డుపైనే సొమ్మసిల్లి పడిపోయి ప్రాణాలు కోల్పోయింది.

# ఆ సమయంలో చాలా సిగ్గుగా అనిపించింది

- ఐదో తరగతి చదువుతున్నప్పుడు డ్రామాలో ఆడవేషం వేయించారన్న నాగార్జున
- అందరూ ఎగతాళి చేయడంతో సిగ్గనిపించిందని వెల్లడి
- సినిమాల్లో నటించమని తన అన్నయ్య సూచన చేశాడన్న నాగార్జున



తాను ఐదో తరగతి చదువుతున్నప్పుడు ఒక డ్రామాలో ఆడవేషం వేయించారని, అప్పుడు అందరూ తనను చాలా ఎగతాళి చేశారని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. ఆ సమయంలో తనకు చాలా సిగ్గుగా అనిపించిందని పేర్కొన్నారు. నాగార్జున సినిమా పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన తన సినీ ప్రయాణం గురించి చెప్పుకొచ్చారు. తాను నటుడిని అవుతాననే చెప్పే ఆనవాళ్లు తన బాల్యంలో ఏవీ లేవని అన్నారు. తనకు మూడు సంవత్సరాలు ఉన్నప్పుడే హైదరాబాద్‌కు వచ్చేశామని తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివానని, కానీ స్టార్ హీరో నాగశ్వరరావు కొడుకును అనే ప్రత్యేక శ్రద్ధ ఏమీ ఉండేది కాదని అన్నారు. తాను సగటు విద్యార్థిని అని, చదువులో మొదటి ఇరవై స్థానాల్లో ఉండేవాడినని అన్నారు. ఆడవేషం వేసినప్పుడు తనను ఎగతాళి చేయడంతో తాను మళ్లీ డ్రామాల జోలికి వెళ్లలేదని పేర్కొన్నారు. సుడిగుండాలు చిత్రంలో 30 సెకన్లు మాత్రమే కనిపించే చిన్న పాత్ర వేశానని, తాను మేకప్ వేసుకోవడం అదే మొదటిసారి అన్నారు. చదువు పూర్తయ్యాక ఏడాదిన్నర పాటు అమెరికాలో ఉన్నానని అన్నారు. అక్కడే సెటిల్ అవుదామని ఎప్పుడూ అనుకోలేదని వెల్లడించారు. ఇక్కడకు వచ్చి ఏదైనా వ్యాపారం చేద్దామనుకున్నానని, అప్పుడు ఏదైనా లైసెన్స్ కావాలంటే ఏడాది సమయం పట్టేదని అన్నారు. అందుకే తాను ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి దిగానని చెప్పారు. అప్పుడే తన అన్నయ్య వెంకట్, తనను సినిమాల్లో నటించమని సూచించాడని పేర్కొన్నారు. అప్పటి వరకు తనకు నటన మీద ఆసక్తి లేదని, కానీ అన్నయ్య చెప్పాక ఆలోచించానని తెలిపారు. 1986లో మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైందని, అది మంచి విజయం సాధించినప్పటికీ విమర్శలు వచ్చాయని అన్నారు. తనను నాన్న గారితో పోల్చి చూడటంతో విమర్శలు వచ్చాయని అన్నారు. సినిమాల్లో జీన్స్ వేసుకోవడం తనతోనే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు.

# జిమ్‌లో శ్రియా రెడ్డి 'కర్రసాము' విన్యాసాలు..

నటి శ్రియా రెడ్డి తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన కొన్ని వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాలికి గాయమై కట్టు కట్టి ఉన్నప్పటికీ ఆమె జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ కనిపించారు. కేవలం వర్కవుట్లు మాత్రమే కాకుండా ఆమె చేసిన కర్రసాము విన్యాసాలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.



## ఒంటి చేత్తో విన్యాసాలు

శ్రియా రెడ్డి మొత్తం మూడు వీడియోలను అభిమానులతో పంచుకున్నారు. మొదటి దాంట్లో ఒంటి చేత్తో కర్రను గిరగిరా తిప్పుతూ అదరగొట్టారు. రెండో వీడియోలో రెండు చేతులతో రెండు కర్రలను చాలా వేగంగా తిప్పుతూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇక మూడో దాంట్లో జిమ్‌లో కఠినమైన వర్కవుట్లు చేస్తూ కనిపించారు. ఆమె ఫిట్‌నెస్ పట్ల నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ కాంప్లెక్స్ మెసేజ్


ఈ వీడియోలతో పాటు శ్రియా రెడ్డి పెట్టిన పోస్ట్ నెటిజన్లను ఆలోచింపజేస్తోంది. "మళ్లీ ఫామ్‌లోకి రావడానికి ఒక్కో అడుగు వేస్తున్నా. మన బలాన్ని మనం మర్చిపోవడాన్నే 'హనుమాన్ కాంప్లెక్స్' అంటారు. జీవితం తిరిగి గుర్తుచేసే వరకు మన శక్తి ఏంటో మనకు తెలియదు. సముద్రాన్ని దాటే ముందు హనుమంతుడికి కూడా జాంబవంతుడు ఆయన శక్తిని గుర్తుచేయాల్సి వచ్చింది. మనల్ని మనం నమ్మడానికి కొన్నిసార్లు మనకూ ఒకరు కావాలి" అని ఆమె రాసుకొచ్చారు.

# ఆస్ట్రేలియాలో 'పెద్ది' రికార్డు... తొలి చిత్రంగా అరుదైన ఘనత




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న 'పెద్ది' చిత్రం విడుదల విషయంలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, ఓవర్సీస్‌లో ముఖ్యంగా ఆస్ట్రేలియాలో భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. అక్కడి ప్రముఖ సినిమా చైన్ 'హోయిట్స్'కు సంబంధించిన అన్ని లొకేషన్లలోనూ విడుదల కానున్న తొలి చిత్రంగా 'పెద్ది' చరిత్ర సృష్టించనుంది. ఈ చిత్రాన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీ దేశాల్లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా ఓవర్సీస్ పంపిణీ చేస్తోంది. సాధారణంగా పెద్ద సినిమాలు కూడా ఎంపిక చేసిన కొన్ని హోయిట్స్ థియేటర్లలో మాత్రమే విడుదలవుతాయి. కానీ, 'పెద్ది' చిత్రాన్ని ఆస్ట్రేలియాలోని అన్ని హోయిట్స్ సెంటర్లలోనూ ప్రదర్శించనుండటం విశేషం. ఇది తెలుగు సినిమాకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ భారీ విడుదల ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆ వైరల్ వీడియో, ఫొటోలు నావి కావు.. బాధ్యుల పై లీగల్ యాక్షన్ తీసుకుంటా




సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తన బికినీ ఫోటోషూట్ చిత్రాల పై నటి రుక్మిణి వసంత్ తీవ్రంగా స్పందించారు. ఆ చిత్రాలు పూర్తిగా నకిలీవని, ఏఐ టెక్నాలజీతో సృష్టించినవని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కొన్ని రోజులుగా, గ్రీన్ బికినీ ధరించి స్విమ్మింగ్ పూల్‌లోకి వెళుతున్నట్లుగా ఉన్న ఓ మహిళ ఫొటోలు, వీడియో క్లిప్‌లు ఆన్‌లైన్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. చాలామంది నెటిజన్లు ఇది రుక్మిణి వసంత్ 'మొదటి బికినీ షూట్' అంటూ ప్రచారం చేయడంతో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో రుక్మిణి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా దీనిపై పూర్తి వివరణ ఇచ్చారు. "నా పేరుతో సర్క్యులేట్ అవుతున్న కొన్ని ఏఐ-జనరేటెడ్ చిత్రాలు నా బృందం దృష్టికి వచ్చాయి. ఆ చిత్రాలు పూర్తిగా ఫేక్, కల్పితం అని నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. వాటికి నాకు ఎలాంటి సంబంధం లేదు" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. ఇలాంటి నకిలీ కంటెంట్‌ను సృష్టించి, వ్యాప్తి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని, ఇది వ్యక్తిగత గోప్యతా హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫేక్ చిత్రాలను రూపొందించి, వ్యాప్తి చేసిన వారిపై తన బృందం సైబర్ క్రైమ్, చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తుందని రుక్మిణి తెలిపారు. ఇటువంటి తప్పుడు సమాచారాన్ని ప్రోత్సహించవద్దని, ఆ కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ వివాదం పక్కన పెడితే, రుక్మిణి వసంత్ తన కెరీర్ పై పూర్తి దృష్టి సారించారు. ఆమె ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ యశ్‌తో కలిసి 'టాక్సిక్' చిత్రంలో నటిస్తున్నారు. దీనితో పాటు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న 'డ్రాగన్' సినిమాలో కూడా ఆమె హీరోయిన్. ఇలా కెరీర్‌లో ప్రస్తుతం ఆమె వరుస పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

# 'సమవర్తి'గా వస్తున్న సత్యదేవ్.. ఆకట్టుకుంటున్న ఇంటెన్స్ ఫస్ట్ లుక్

విలక్షణమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సత్యదేవ్, ఇప్పుడు పూర్తిస్థాయి యాక్షన్ అవతారంలోకి మారుతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రానికి 'సమవర్తి' అనే టైటిల్‌ను శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. దర్శకుడు అజయ్ నాగ్ వి తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇందులో సత్యదేవ్ హెడ్‌ఫోన్స్ పెట్టుకుని ప్రశాంతంగా సంగీతం వింటుండగా, ఆయనపై గొడ్డళ్లు, కత్తులతో కొందరు వ్యక్తులు దాడికి వస్తున్నట్లు చూపించారు. పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో పులి బొమ్మ ఉండటం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ, "ఈసారి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం!!" అని సత్యదేవ్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. నాయకుడిగా సత్యదేవ్‌కు ఇది 16వ చిత్రం. 'ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్' అనే కొత్త జానర్‌లో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ప్రకృతి నేపథ్యంలో సాగే యాక్షన్, పర్యావరణ సంఘర్షణల కలయికతో ఈ చిత్రం ఉండనుంది. రుద్ర పిక్చర్స్, పంచభూత ప్రొడక్షన్స్ బ్యానర్లపై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ 'సమవర్తి'ని గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తుండగా, హర్ష మల్లికార్జున్, దేవ్ దీప్ గాంధీకుండు సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143